# Vellore Institute of Technology – Andhra Pradesh

Amaravati, Andhra Pradesh – 522 237, India, Web: www.vitap.ac.in

**PRESS RELEASE**

Date :22-07-2021

అమరావతి:

విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ లా మరియు **Wordict-IP** మధ్య అవగాహన ఒప్పందం

విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ లా (VSL), విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు **Wordict-IP** మధ్య మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (MOU) సంతకం కార్యక్రమం జూలై 22, 2021 న వర్చ్యువల్ విధానంలో జరిగింది.

విఐటి-ఎపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎస్. వి. కోటారెడ్డి ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తరువాత మాట్లాడుతూ మేధో సంపత్తి , న్యాయ , నూతన సాంకేతిక విజ్ఞానాలలో క్లినికల్, రీసెర్చ్ మరియు ప్రాక్టికల్ అప్లికేషన్ను ప్రోత్సహించడానికి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని అన్నారు . సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ద్వారా సమాజానికి తగిన పరిష్కారాలను అందించడానికి మరియు ప్రజలకు చట్టపరమైన సాధికారత కల్పించడానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. వర్డిక్ట్-ఐపి[Wordict-IP]తో విద్యాసంబంధమైన సహకారం విద్యార్థులను పరిశ్రమలకు తగ్గట్టు సన్నద్ధం చేయడానికి మరియు మేధో సంపత్తి చట్టం యొక్క రంగాలలో రాణించటానికి సహాయపడుతుందని , ఇందులో కాపీ హక్కులు, వాణిజ్య గుర్తులు, పేటెంట్లు మరియు భౌగోళిక సూచిక ఫైలింగ్స్ ఉంటాయని తెలియచేసారు . ఇది పరిశోధన సహకారాలు, విద్యార్థుల మార్గదర్శకత్వం (ఐపి మూట్ కోర్టు పోటీలకు సిద్ధం కావడానికి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం), నాలెడ్జ్ పార్టనర్షిప్, ఇంటర్న్షిప్ (వర్చువల్ మరియు భౌతికంగా ), అతిథి ఉపన్యాసాలు, వర్క్షాప్లు, సింపోజియంలు, సెమినార్లు మరియు ఐపి అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు సహకారం అందిస్తుందని తెలియచేసారు.

అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తరువాత వర్డిక్ట్-ఐపి న్యాయవాది అశోక్ రామ్ కుమార్ మాట్లాడుతూ, విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ లా (VSL), మరియు వర్డిక్ట్-ఐపి [Wordict-IP] పరస్పర సహకారంతో విద్యా పరిశోధనలను ప్రోత్సహించడానికి మరియు రెండు సంస్థల మధ్య విద్యా సహకారాన్ని సులభతరం చేయడానికి ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు) ఉపయోగపడుతుందని తెలియచేసారు. విద్యార్థుల సామర్థ్యం పెంపొందించడం, విద్యా సహకార కార్యకలాపాలు మరియు మేధో సంపత్తి చట్టంపై ఆన్‌లైన్ ప్రొఫెషనల్ కోర్సులు మరియు నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడం ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

ఈ అవగాహన కార్యక్రమానికి విఐటి-ఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా || సిఎల్వి శివకుమార్ మరియు డీన్ విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ లా డా || బెనర్జీ చక్కా, విద్యార్థులు, అధ్యాపక సభ్యులు మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరయ్యారు.